భూపాలపల్లిలో 6.78, ములుగులో 6.23 సెంటీమీటర్ల వర్షపాతం

భూపాలపల్లి రూరల్, జూలై 21:: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆదివారం ఉదయం 8.30 వరకు 6.78 సె.మీ సగటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని మహాదేవ్‌పూర్ మం డలంలో 6.24 సె.మీ, మహాముత్తారంలో 5.42 సె.మీ, పలిమెలలో 7.68 సె. మీ, కాటారంలో 7.44 సె.మీ, మల్హార్‌రావులో 5.42 సె.మీ, టేకుమట్లలో 6.92 సె.మీ, మొగుళ్లపల్లిలో 5.52 సె.మీ, చిట్యాలలో 7.88 సె.మీ, రేగొండలో 9.26 సె.మీ, గణపురంలో 6.82 సె,మీ, భూపాలపల్లి మండలంలో 6.08 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు వివరించారు.

ములుగురూరల్: ములుగు జిల్లాలో శనివారం 6.23 సె.మీ వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ములుగు మండలంలో 7.35 సె.మీ, గోవిందరావుపేటలో 6.64, వెంకటాపూర్‌లో 62, ఏటూరునాగారంలో 81, తాడ్వాయిలో 5.08, కన్నాయిగూడెం 6.36 సె.మీ, వాజేడులో 4.48, మంగపేటలో 3.66 సె.మీ వర్షపాత నమోదు కాగా, వెంకటాపురం (నూగూరు)లో అత్యధికంగా 8.24 సె.మీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు.

ఘనంగా సుదర్శన మహాయజ్ఞం

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

భూపాలపల్లి రూరల్, జూలై 21 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూరునగర్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పండితులు, ఆలయ ప్రధానార్చకుడు శ్రీ తేజా స్వరూప్ ఆధ్వర్యంలో 11 రోజులుగా నిర్వహిస్తున్న లక్ష్మీనర్సింహ-సుదర్శన మహాయజ్ఞం ఆదివారంతో ముగిసింది. చివరి రోజు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి-జ్యోతి దంపతులు కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన పోతుగంటి వీరేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ ఉన్నారు.

గొత్తికోయలకు నిత్యావసరాల పంపిణీ

నిత్యావసర వస్తువులు అందజేస్తున్న సంజోశ్

ఏటూరునాగారం, జూలై 21 : మండలంలోని చింతలమోరీ గొత్తికోయలకు సినీ హీరో సంజోష్ బియ్యం, నిత్యావసరాలతో పాటు దోమతెరలు, దుప్పట్లు, టార్చిలైట్లు పంపిణీ చేశాడు. మండలంలోని శంకరాజుపల్లికి చెందిన సంజోశ్ హైదరాబాద్‌లో ఉన్నత చదువులు పూర్తి చేసుకుని, ఇటీవల బేవర్స్ చిత్రంలో హీరోగా నటించారు. ఆదివారం గొత్తికోయగూడెంలోని వాసులందరికీ భోజనాలు ఏర్పాటు చేశాడు. నిత్యావసర కిట్ల ను అందజేశాడు. కన్నాయిగూడెం డిప్యూ టీ తహసీల్దార్ సర్వర్, డ్యాన్స్ మాస్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యువకులపై కేసు నమోదు

మాట్లాడుతున్న సీఐ నరేశ్ కుమార్

భూపాలపల్లి రూరల్, జూలై 21 : రాజీవ్ చౌరస్తాలో గొడవపడిన యువకులపై కేసు నమోదు నమోదు చేసినట్లు భూపాలపల్లి సీఐ నరేశ్ కుమార్ తెలిపారు. ఆదివారం భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌లో సీఐ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణంలోని రాజీవ్‌చౌరస్తాలో రెండు గ్రూపులుగా ఏర్పడి యువకులు గొడవకు దిగారని తెలిపారు. మొదటి గ్రూపు యువకులు సీఆర్‌నగర్‌కు చెందిన పస్తం అంజి (18), సీఆర్‌నగర్‌కు చెందిన గాంధారి శివ(26), సీఆర్‌నగర్‌కు చెందిన కడవంచి రమేశ్(20) రెండో గ్రూపు చెందిన యువకులు కృష్ణకాలనీకి చెందిన కోరండ్ల భరత్ రెడ్డి, సుభాష్‌కాలనీకి చెంది న కుంట శివ (30), రాజీవ్ చౌరస్తా రోడ్డుపై గొడవపడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నందున కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారిని తహసీల్దార్ ముందు ప్రవేశపెట్టి బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766

CHANGE OF NAME
I, CHANDRA SEKHAR KANNA (Old name), S/o: KANNA HARINATH RAO, Resident of H.No: 16-3-766, Ekashila Nagar, Warangal, Telangana, 506002. I have changed my name as KANNA CHANDRA SHEKHAR S/o: KANNA HARINATH RAO for all purposes.

CHANGE OF NAME
I, N NEERAJA (Old name), W/o: KANNA CHANDRA SEKHAR, Resident of H.No: 16-3-766, Ekashila Nagar, Warangal, Telangana, 506002. I have changed my name as KANNA NEERAJA W/o: KANNA CHANDRA SHEKHAR for all purposes.

CHANGE OF NAME
I, VINJAMURI UMA (Old name), W/o: VAKULABHARANAM SRINIVAS, Resident of H.no: 1-7-495, APHB Colony, Subedari, Hanamkonda, Telangana, 506001. I have changed my name as VAKULABHARANAM UMA, W/o: VAKULABHARANAM SRINIVAS for all purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

గణపురం: ధర్మారావుపేట ఊరచెరువును పరిశీలిస్తున్న ఐబీ ఈఈ వెంకటేశ్వర్లు

వాజేడు: గర్భిణి సంధ్యను పెద్దగొల్లగూడెం నుంచి వాజేడు వీహెచ్‌సీకి కారులో తీసుకవచ్చిన తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు

ములుగు రూరల్: రహదారిపై నిలిచిన వరద నీటిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

భూపాలపల్లి రూరల్: మోరంచపల్లివాగు ఉధృతిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

మంగపేట : పుష్కరఘాట్ వద్ద ప్రమాద సూచిక ఏర్పాటు చేస్తున్న పోలీసులు

ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో మూడోరోజైన ఆదివారం కూడా ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో జన జీవనం స్తంభించింది. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. చెరువులు, కుంటల్లోకి భారీగా వరద చేరింది.

మూడోరోజూ వీడని ముసురు

వాజేడు: అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్ దివాకర

ఏటూరునాగారం : ఉధృతంగా ప్రవహిస్తున్న జీడివాగు

- భారీగా కురుస్తున్న వర్షాలు
- చెరువులు, కుంటల్లోకి చేరుతున్న వరద
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- పరిస్థితిని పర్యవేక్షిస్తున్న జిల్లాల కలెక్టర్లు
- డేంజర్ లెవల్‌కు సమీపంలో మోరంచ వాగు

తడిసి ముద్దయిన ములుగు జిల్లా..

ములుగు, జూలై 21 (నమస్తే తెలంగాణ): ఎగువ నుంచి భారీగా వరద చేరుతుండడంతో ములుగు జిల్లాలో గోదావరినది ప్రవాహం గంట గంటకు పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తోంది. టేకులగూడెం లోలెవల్ బ్రిడ్జి వద్ద గోదావరి వరద భారీగా చేరగా రెండు రాష్ట్రాలకు రాకపోకలు నిలిచాయి. ఏటూరునాగారం మండలం రామన్నగూడెం వద్ద గోదావరి నది ఆదివారం సాయంత్రానికి మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువైంది. సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుండగా అధికారులు గేట్లన్నీ ఎత్తి 7లక్షల 76వేల 240 క్యూసెక్కుల నీటిని వి డుదల చేశారు. మంగపేట మం డలం మల్లూరు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 115 మీటర్లు కా గా ఆదివారం సాయంత్రానికి 114మీటర్లకు చేరింది. మంగపేటలోని పుష్కర ఘాట్‌కు ఎగువన గోదావరి ప్రవాహం పెరిగి తీర ప్రాంతం భారీగా కోతకు గురైంది. లోకంచెరువుకు భారీగా వరద చేరింది. కాకతీయుల కాలంనాటి రామప్ప చెరువు 24ఫీట్లు, లక్నవరం చెరువు 21 ఫీట్లకు చేరాయి. కలెక్టర్ టీఎస్ దివాకర వాజేడు మండలంలో పర్యటించి వరద పరిస్థితులను పరిశీలించారు. అదనపు కలెక్టర్ శ్రీజ జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి మీదకు చేరిన వరదను పరిశీలించి డివైడర్లను తొలగింపజేశారు. బొగత జలపాతం భారీగా వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తోంది.

జిల్లా కేంద్రంలో ఎన్‌హెచ్‌పై భారీగా వరద.

ములుగు రూరల్ : జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు వద్ద జాతీయ రహదారిపై వరద భారీగా ప్రవహించింది. దీంతో ఉదయం వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్‌హెచ్ అధికారులు గతంలో విస్తరణ పనుల్లో భాగంగా కల్వర్టును తొలగించి మళ్లీ కట్టకుండా కిందికి రోడ్డు వేయడంతో నీరు నిలిస్తోంది. ట్రాఫిక్ జామ్ కావడంతో అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ విజయ్‌భాస్కర్, డీఎస్పీ రవీందర్, సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్‌రావు, ఆర్ ఐలు, యుగేందర్, విజేందర్, జీపీ ఈవో రఘు చేరుకొని ఎన్‌హెచ్‌పై డివైడర్‌ను జేసీబీ సాయంతో తొలగింపజేశారు. మహర్షి కళాశాల వద్ద కూడా పొలాల మీదుగా ఎన్‌హెచ్‌పైకి భారీగా వరద చేరడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ములుగు మండలం సర్వాపురం-జగ్గన్నగూడెం మధ్య బొగ్గులవాగు లోలెవల్ వంతెన వరద ఉధృతికి పూర్తిగా నీట మునిగింది. పత్తిపల్లి-పొట్లాపూర్ మధ్య ఉన్న రాళ్లమాటు చెరువు మత్తడి పడింది. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులతో వీసీ నిర్వహించారు. అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. కలెక్టరేట్, ఏటూరునాగారంలోని ఫ్లడ్ కంట్రోల్ సెంటర్లకు సమాచారం అందించాలన్నారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. డీఎస్పీ రవీందర్ బండారుపల్లి శివారులోని రాళ్లవాగును పరిశీలించారు. వరద ఉధృతికి పలు రోడ్లు తెగిపోయినందున ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని సూచించారు. సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

గోవిందరావుపేట : మండలంలోని లక్నవరం సరస్సుతోపాటు పలు చెరువుల్లోకి భారీగా వరద చేరింది. లక్నవరం సరస్సు ఆదివారం సాయంత్రానికి 22అడుగులు, కర్లపల్లి సమీపంలోని గుండ్లవాగు ప్రాజెక్టు నీటిమట్టం 23అడుగులకు చేరింది. చల్వాయి సమీపంలోని గౌరారం చెరువు పూర్తిగా నిండింది. కర్లపల్లి సమీపంలోని గుండ్లవాగు ప్రాజెక్ట్ సామర్థ్యం 25 అడుగులు

పలిమెలలో..

కాగా, పూర్తిగా నిండి ఉధృతంగా ప్రవహిస్తోంది.

తాడ్వాయి: మండలంలోని మేడారం-తాడ్వాయి, ఏటూర్‌నాగారం-తాడ్వాయి రోడ్లకు ఇరువైపుల ఉన్న భారీ వృక్షాలు కూలిపోగా ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది తొలగించి రాకపోకలు పునరుద్ధరించారు. ఎల్బాక, పడిగాపురం వద్ద జంపన్నవాగు వరద నీటితో ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. మేడారంలోని జంపన్న వాగుపై ఉన్న జంటవంతెనల పిల్లరల్కు సగం ఎత్తులో వరద వెళ్తోంది.

ఏటూరునాగారం: మండలంలోని ఎలిశెట్టిపల్లి, దొడ్ల సమీపంలోని జంపన్నవాగు, ఏటూరునాగారం-కమలాపురంలోని జీడివాగు భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎలిశెట్టిపల్లి, దొడ్లవాగులు ఉప్పొంగడంతో రాకపోకలు పూర్తిగా నిలిచాయి. మల్యాల, కొండాయి,

కాళేశ్వరం: పుష్కర ఘాట్ వద్ద గోదావరి

గోవిందరాజుల కాలనీ ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రెండు వాగుల వద్ద బోట్లు ఏర్పాటు చేయగా, వాటి ద్వారా దాటుతున్నారు. వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలను తరలించేందుకు చిన్నబోయినపల్లి, ఏటూరునాగారంలో ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాలను ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా పరిశీలించారు. అంతకుముందు దొడ్లవాగు ప్రవాహాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఏఎస్పీ శివం ఉపాధ్యాయ వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.

మంగపేట: మండలంలోని మల్లూరువాగు ప్రాజెక్టు 113.4 మీటర్ల నీటిమట్టానికి చేరింది. మరో రెండు మీటర్లు పెరిగితే మత్తడి పడనుంది. కమలాపురం బిల్ట్ ఇంటేక్‌వెల్, మంగపేట పుష్కరఘాట్ వద్ద గోదావరి ప్రవాహం పెరిగింది. పుష్కరఘాట్‌కు ఎగువన పొదుమూరు శివారు పొలాలు నదీ ప్రవాహానికి కోతకు గురవుతున్నాయి. నదీతీరం, రోడ్డు పైనుంచి ప్రవహిస్తున్న శనగకుంట ఒర్రె వద్ద ఎస్సై టీవీఆర్ సూరి బృందం ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రాజుపేట ముసలమ్మవాగు ప్రవాహానికి తీరం కోతకు గురై నివాసాలు దెబ్బతినే పరిస్థితి ఉండగా, పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, యానయ్య, వెంకట్‌రెడ్డి, సాంబశివరావు, రామారావు, శ్రీనివాస్ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా 800 మీటర్ల రివిట్‌మెంట్ నిర్మాణానికి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

వెంకటాపురం(నూగూరు): మండలంలోని మంగపేట రోడ్డులో ఉన్న గోదావరి పాయకు వరద చేరగా రాకపోకలు నిలిచాయి. కంకనవాగు, పాత్రాపురం, జిన్నెలవాగులు ఉధృతంగా ప్రవహిస్తుండగా లోతట్టు ప్రాంతాల గిరిజనులకు రాకపోకలు బంద్ అయ్యాయి. మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు దెబ్బతినగా, ఈ రోడ్డులో వెళ్తున్న ద్విచక్రవాహనం బురదలో కూరుకుపోగా వాహనదారుడు స్థానికుల సాయంతో శ్రమించి బయటకు లాగారు. కాగా, ముత్తారంలో గ్రామస్తులు చందాలు వేసుకొని తాత్కాళిక వంతెన నిర్మించారు. గ్రామంలో సుమారు 114 గిరిజన కుటుంబాలు ఉండగా ఏటా వానకాలంలో సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వరద నీరు వెళ్లేందుకు సిమెంట్ పైపులతో తాత్కాలిక వంతెనను నిర్మించుకున్నారు. ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరారు. రామచంద్రాపురానికి చెందిన కారం కాంతారావు ఇల్లు నేల మట్టమైంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

వాజేడు : మండలంలోని పేరూరు వద్ద భారీ వర్షాలతో చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి గోదావరిలోకి వరద భారీగా చేరుతుండగా ఆదివారం సాయంత్రం 5గంటలకు నీటిమట్టం 15.830 మీటర్లు (49అడుగులు) చేరింది. గోదావరిలో వరదనీరు పెరగడంతో టేకులగూడెం శివారులోని రేగుమాగువాగు వద్ద హైదరాబాద్ టు భూపాలపట్నం 163 జాతీయ రహదారిపైకి వరదనీరు వచ్చింది. దీంతో చత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలకు రాకపోకలు నిలిచాయి. దీంతో వెంకటాపురం సీఐ కుమార్, పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రగళ్లపల్లి వద్ద వెంకటాపురం-వాజేడు వెళ్లే ప్రధాన రహదారి పైనుంచి వాననీరు ప్రవహించింది. పెద్దగొల్లగూడెంలో నెలలు నిండిన గర్భిణీ బీ సంధ్యను ముందస్తుగా తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ రాహుల్ చంద్రవర్మ తహసీల్దార్ కారులో వాజేడు పీహెచ్‌సీకి తరలించారు. కలెక్టర్ టీఎస్ దివాకర పేరూరు శివారులోని మర్రివాగు వద్ద వరద ఉధృతితోపాటు వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం బొగత జలపాతాన్ని, నూతనంగా ప్రారంభించే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పనులను పరిశీలించారు.

కన్నాయిగూడెం: మండలంలోని వర్షాలకు వాగులు, ఒర్రెలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గూర్రేవులలో ప్రధాన రహదారి పైనుంచి వర్షంనీరు ప్రవహిస్తోంది. దీంతో మసీదు సమీపంలో వైజంక్షన్ వద్ద మోకాళ్లలోతు నీరుచేరింది. అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు జేసీబీ సాయంతో కల్వర్టు పూడికను తొలగించారు.

జయశంకర్ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

జయశంకర్ భూపాలపల్లి, జూలై 21 (నమస్తే తెలంగాణ): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాతావరణశాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై ఉప్పొంగుతున్న వాగులు, గోదావరి ఉధృతిని పర్యవేక్షిస్తున్నారు. కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ కరె పరిస్థితి సమీక్షిస్తున్నారు. ముఖ్యంగా గోదావరి ఉధృతి, అన్నారం, మేడిగడ్డ బరాజ్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. జిల్లాలో రేగొండ, చిట్యాల, పలిమెల మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. రేగొండ మండలం సుల్తాన్‌పూర్, జంపెడ్‌బేగ్‌పేట మధ్య లోలెవల్ కల్వర్టు పైనుంచి వరద ఉధృతంగా ప్రవహిస్తుండగా ములుగు-అబ్బాపూర్ తదితర గ్రామాలకు, టేకుమట్ల-రాఘవరెడ్డిపేట మధ్య చలివాగు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచాయి. గర్మిళ్లపల్లి, ఓడేడుతోపాటు బూర్నపల్లి, కిష్టంపేట మధ్య మానేరు వరద ఉధృతికి తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్లు కొట్టుకుపోయాయి. దీంతో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మధ్య, గణపురం మండలం అప్పయ్యపల్లి, వెల్తుర్లపల్లి మధ్య లోలెవల్ కల్వర్టు నుంచి మోరంచవాగు ప్రవహిస్తుండగా రాకపోకలు బంద్ అయ్యాయి. మహాముత్తారం మండలం పెగడపల్లి, కేశవపూర్ పెద్దవాగు, వేమనపల్లి, మహాముత్తారం మధ్య లోలెవల్ కాజ్‌వే, కాటారం మండలం ఒడిపిలవంచ, గూ డూరు మధ్య అలుగు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి సమీపంలో ఉన్న మోరంచవాగు ఉధృతి పెరుగుతోంది. వరద వార్నింగ్ లెవల్ 2 దాటిందని, డేంజర్ లెవల్ 1కు చేరుకుంటుందని అధికారులు తెలిపారు. కాగా, జిల్లా సరిహద్దు గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ కరె గోదావరి నది వెంట ఉన్న గ్రామాల్లో పర్యటించి పరిస్థితి సమీక్షించారు. కాళేశ్వరం వద్ద

రేగొండ: రోడ్డుపై ప్రవహిస్తున్న చలివాగు వరద

వరద ఉధృతి పెరుగుతోంది. అన్నారం బరాజ్‌లో 17 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుండగా అన్ని గేట్లు ఓపెన్ చేసి నీటిని కిందికి పంపిస్తున్నారు. మేడిగడ్డ బరాజ్ వద్ద ప్రాణహిత వరద 50లక్షల క్యూసెక్కులకు చేరుకోగా మొత్తం 85 గేట్లు ఓపెన్ చేసి నీటిని బయటికి పంపుతున్నారు.

మోరంచవాగు ఉధృతి పరిశీలించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి రూరల్ : భారీ వర్షాలతో పొంగి ప్రవహిస్తున్న వాగులపై అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం సాయంత్రం అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, కాంగ్రెస్ నేతలతో కలిసి జీఎస్ఆర్ మోరంచవాగు ఉధృతిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోరంచవాగు వరద ఉధృతి మూడో ప్రమాద హెచ్చరికకు చేరుకోగానే ఈ గ్రామ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. కాగా, మోరంచవాగు ఉధృతిని కలెక్టర్ రాహుల్‌శర్మ కూడా పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఆర్డీవో మంగీలాల్, ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ ప్రసాద్, తహసీల్దార్లు శ్రీనివాస్, మురళీధర్‌రావు, ఎంపీడీవో భాస్కర్, ఎస్సై ప్రసాద్ పాల్గొన్నారు.

టేకుమట్ల: ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో చలివాగు, మానేరు భారీ వరదతో ప్రవహిస్తున్నాయి. టేకుమట్ల- రాఘవరెడ్డిపేట మధ్య చలివాగుపై వంతెన పునర్నిర్మాణ పనులు వర్షం వల్ల ఆగిపోయాయి. దీంతో వాగు అవతలి గ్రామాల ప్రజలకు మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి. ఎస్సై ప్రసాద్ సిబ్బందితో మండల వ్యాప్తంగా పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేశారు.

రేగొండ: చలివాగు వరద రోడ్డుపైకి రాగా రేగొండ- ములుగు జిల్లాకు రాకపోకలు స్తంభించాయి. గోరికొత్తపల్లి మండలం సుల్తాన్‌పూర్-జెమ్‌షెడ్‌బేగ్‌పేట మధ్యలోని చలివాగు లోలెవల్ వంతెన పనులు ఇటీవల ప్రారంభించారు. ఇక్కడ తాత్కాలికరోడ్డు వేయగా వరద ప్రవాహానికి పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో ఆదివారం ఉదయం నుంచి రాకపోకలు నిలిచాయి. భూపాలపల్లి జిల్లాలోని గ్రామాలతోపాటు ములుగు జిల్లాకు పూర్తిగా రాకపోకలు నిలిచాయి.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. పుష్కరఘాట్ వద్ద నిండుకుండలా పారుతోంది. పుష్కరఘాట్ వద్ద గోదావరి నది 9.20మీటర్ల ఎత్తులో పారుతూ 5.01లక్షల క్యూసెక్కులు లక్ష్మీబరాజ్ వైపు వెళ్తోంది. సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తుండగా పోలీసులు ఇక్కడే ఉంటూ సూచనలు చేస్తున్నారు.

మహదేవపూర్(కాటారం): మహదేవపూర్, కాటారం మండలాల్లో ఎడతెరిపి లేని వర్షాలకు రహదారులు జలమయమయ్యాయి. వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంట పొలాలు నీట మునిగాయి. పెద్దంపేట, కుదురుపల్లి వాగులు, బొర్రవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సూరారంతోపాటు పలు గ్రామాల్లో చెరువులు మత్తడి పోశాయి. కాటారం మండలం గంగారం, గుండ్రాత్‌పల్లిల్లోని కాజ్‌వేలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. తహసీల్దార్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

గణపురం: ధర్మారావుపేట ఊరచెరువును ఐబీ అధికారులు ఆదివారం పరిశీలించారు. గత ఏడాది భారీ వర్షాలతో సరస్సుకు గండ్లు పడగా సుమారు రూ.1.70కోట్లతో కట్టకు గండ్లు పోయడంతోపాటు మత్తడికి మరమ్మతులు చేశారు. మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నందున అధికారులు పరిశీలించారు. ఐబీ ఈఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సరస్సు భద్రతకు ఎలాంటి ముప్పు లేదని, ప్రస్తుతం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని మత్తడిపోస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ రాహుల్‌శర్మ గణపసముద్రం సరస్సును పరిశీలించారు. ప్రస్తుతం 18 అడుగుల నీటిమట్టం ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఇరిగేషన్ అధికారులతో పాటు డీఈఈ బసవ ప్రసాద్‌గౌడ్, డీఆర్డీవో నరేశ్, ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఆర్ఐ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి విజేందర్ ఉన్నారు. భారీ వర్షాలకు మోరంచవాగు ఉప్పొంగి అప్పయ్యపల్లి-వెల్తుర్లపల్లి మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోగా ఎస్సై మచ్చ సాంబమూర్తి ఆధ్వర్యంలో ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఇద్దరు పోలీసులను సెక్యూరిటీగా ఉంచారు.

పలిమెల: వర్షాలకు మండలంలోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. లక్ష్మీబరాజ్ 85 గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదలడ